ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 14.07.2026 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2028-29 కాలానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వతేతర సభ్యదేశంగా ఎన్నికవ్వడం కోసం భారత్ తన ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించింది.
2. ఒక దేశం, ఒకే ఎన్నిక ప్రతిపాదిత విధానాన్ని పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ నిన్న లక్నోలో వివిధ భాగస్వామ్య పక్షాలు, నిపుణులతో చర్చలు జరిపింది.
3. అస్సాం, మేఘాలయ, బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.
4. మూడు మ్యాచ్‌ల పురుషుల వన్డే క్రికెట్ సిరీస్‌లో భాగంగా ఎడ్జ్ బాస్టన్‌లో ఈ రోజు జరిగే మొదటి వన్డే మ్యాచ్‌లో భారత్, ఇంగ్లాండ్‌తో తలపడుతుంది.

--------------------------

**MORN. UNSC-INDIA**

2028-29 కాలానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వతేతర సభ్యదేశంగా ఎన్నికవ్వడం కోసం భారతదేశం తన ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించింది. నిన్న రాత్రి న్యూయార్క్ లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో భారతదేశ అభ్యర్థిత్వాన్ని ప్రారంభిస్తూ, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ భారత దేశ **'శాంతి'** విజన్‌ను ఆవిష్కరించారు. ప్రపంచ శాంతి, భద్రత, సమానమైన అభివృద్ధిని పెంపొందించడానికి ఇది మార్గదర్శక విధానమని పేర్కొన్నారు. ప్రపంచం - ప్రస్తుతం ఘర్షణలు, అస్థిరతను ఎదుర్కొంటోందని, అందువల్ల ఐక్యరాజ్యసమితి పాత్ర గతంలో కంటే ఇప్పుడు మరింత కీలకంగా మారిందని అన్నారు.

ఐరాస ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు జరిగిన దాదాపు 50 శాంతిభద్రతల మిషన్లలో భారత్ దాదాపు మూడు లక్షల మంది సిబ్బందిని అందించినట్లు జైశంకర్ తెలిపారు. ప్రస్తుతం 10 ఐరాస శాంతిభద్రతల మిషన్లలో 4,300 మందికి పైగా భారతీయ సిబ్బంది సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. భారత్ నిరంతరం చర్చలు, దౌత్యానికి మద్దతు ఇస్తోందని, గ్లోబల్ సౌత్ ఆందోళనలను వినిపించడానికి ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు.

**S/B - JAISHANKAR**

ఒకవేళ ఎన్నికైతే, భారత్ 2028 నుండి ప్రారంభమయ్యే రెండేళ్ల కాలపరిమితిలో సేవలందిస్తుంది. భారతదేశం గతంలో భద్రతా మండలిలో ఎనిమిది సార్లు శాశ్వతేతర సభ్యదేశంగా పనిచేసింది, చివరగా 2021-22లో పనిచేసింది.

**NSD**

-----------------------------

**JPC LUCKNOW**

ఒక దేశం, ఒకే ఎన్నిక ప్రతిపాదిత విధానాన్ని పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ నిన్న లక్నోలో వివిధ భాగస్వామ్య పక్షాలు, నిపుణులతో చర్చలు జరిపింది. ప్రతిపాదిత ఎన్నికల సంస్కరణపై వారి అభిప్రాయాలను సేకరించేందుకు.. కమిటీ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ముఖ్య ఎన్నికల అధికారి, బ్యాంకర్లు, న్యాయ రంగానికి చెందిన సభ్యులతో చర్చలు జరిపినట్లు కమిటీ సభ్యుడు, ఎంపీ అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఈ సందర్భంగా ఠాకూర్ మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్ర ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం వల్ల వనరులు భారీగా ఆదా అవుతాయని, తరచూ విధించే ఎన్నికల ప్రవర్తనా నియమావళి వల్ల ఏర్పడే పాలనా స్తబ్దత తగ్గుతుందని, పరిపాలన నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అంశంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలను తెలుసుకునేందుకు కమిటీ ఈరోజు వారితో సమావేశం అవుతుంది.

**NSD**

-----------------------------

**BJP-RAHUL**

భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల తీవ్రంగా దెబ్బతిన్న కేరళలోని వాయనాడ్‌ను సందర్శించకపోవడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక వాద్రా లను బీజేపీ విమర్శించింది. బీజేపీ ప్రతినిధి డాక్టర్ సుధాంశు త్రివేది న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ప్రజలకు సేవ చేయడం గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారని, అయితే నియోజకవర్గానికి వారి అవసరం ఎంతో ఉన్న తరుణంలో ఆయన, ఆయన సోదరి అక్కడ కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ఇద్దరు ఎంపీలు బాధిత ప్రజలకు అండగా నిలబడలేదని ఆరోపించారు. గత లోక్‌సభలో రాహుల్ గాంధీ వాయనాడ్‌కు ప్రాతినిధ్యం వహించగా, ప్రస్తుతం ఆ నియోజకవర్గానికి ప్రియాంక వాద్రా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**NSD**

-----------------------------

**WB BOAT CAPSIZE**

ఈ నెల 5వ తేదీ నుంచి పశ్చిమ బెంగాల్ తీరంలో కనిపించకుండా పోయిన ఒక చేపల వేట పడవ బంగాళాఖాతంలో బోల్తా పడి కనిపించింది. ఇందులో తొమ్మిది మంది మత్స్యకారులు మరణించిగా మరో ఆరుగురు ఇంకా కనిపించకుండా పోయారు. ఈ ట్రాలర్ ఈ నెల 2వ తేదీన 15 మంది మత్స్యకారులతో శంకర్‌పూర్ సముద్ర నౌకాశ్రయం నుండి బయలుదేరింది. కోస్ట్ గార్డ్, ఇండియన్ నేవీ, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సంయుక్తంగా చేపట్టిన గాలింపు చర్యలలో ఆదివారం నాడు బంగాళాఖాతంలో బోల్తా పడిన ఈ పడవను  గుర్తించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆ రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి రాజేష్ మహతో పేర్కొన్నారు. ఈ విషాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు వారు తమ సంతాపం తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన ప్రతి ఒక్కరి కుటుంబానికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి 2 లక్షల

రూపాయల ఎక్స్‌గ్రేషియాను, అలాగే గాయపడిన వారికి 50 వేల రూపాయల సహాయాన్ని ప్రధానమంత్రి ప్రకటించారు.

**NSD**

------------------------------

**EVE UP - EXPRESSWAY**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కలిసి నిన్న లక్నో-కాన్పూర్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముందు, వారు ఉన్నావ్‌లో ఎక్స్‌ప్రెస్‌వేను పరిశీలించారు. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ మాట్లాడుతూ... అతి త్వరలోనే కొన్ని భారీ పరిశ్రమలు లక్నో వద్ద రానున్నాయని తెలిపారు.

బైట్: రాజ్‌నాథ్ సింగ్

**NSD**

------------------------------

**IMD WEATHER- DAY**

అస్సాం, మేఘాలయ, బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు మూడు రోజులలో అరుణాచల్ ప్రదేశ్, తూర్పు ఉత్తర ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశా, ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం ఉత్తరాఖండ్‌లలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులు, జమ్మూ, కాశ్మీర్, లడఖ్‌లలో ఈ నెల 16వ తేదీ వరకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. కాగా, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని అక్కడక్కడా వడగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉండగా, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి కారైకల్‌లలో రేపటి వరకు వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

------------------------------
**MORN. CRICKET- IND-ENG**

మూడు మ్యాచ్‌ల పురుషుల వన్డే సిరీస్‌లో భాగంగా బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో ఈ రోజు జరిగే మొదటి వన్డే మ్యాచ్‌లో భారత జట్టు ఇంగ్లాండ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రారంభమవుతుంది. భారత జట్టులో సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి జట్టులోకి వస్తుండగా, పేస్ బౌలింగ్ అగ్రగామి జస్ప్రీత్ బుమ్రా కూడా పునరాగమనం చేస్తున్నారు. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో జరిగిన టీ20 అంతర్జాతీయ సిరీస్‌లలో పరాజయాల తర్వాత భారత్ మళ్లీ పుంజుకోవాలని చూస్తోంది.

గురువారం కార్డిఫ్‌లో రెండో వన్డే ఆడనుండగా, సిరీస్‌లో మూడో, చివరి మ్యాచ్ ఈ నెల 19వ తేదీన లార్డ్స్ మైదానంలో జరగనుంది.

**NSD**

------------------------------
**TRIPTI MP-I 14.07.2026**

**MORN. UNSC-INDIA**

India has officially launched its campaign for election as a non-permanent member of the United Nations Security Council-UNSC for the 2028-29 term.

Launching India's candidature at the UN Headquarters in New York last night, External Affairs Minister Dr. S. Jaishankar said, unveiled India's SHANTI vision-Securing Holistic Advancement through Norms, Trust and Integrity-as the country's guiding approach to promoting global peace, security and equitable development. He said, the world is facing growing conflict and instability, making the role of the United Nations more critical than ever.

Highlighting India's credentials, Dr. Jaishankar said, India has contributed nearly three lakh personnel to about 50 UN peacekeeping missions since the organisation's inception and currently has over 4,300 personnel serving in 10 UN peacekeeping missions. He said, India has consistently advocated dialogue and diplomacy and has sought to give voice to the concerns of the Global South.

Seeking the support of UN member states, Dr. Jaishankar said India's presence in the Security Council would help strengthen decision-making in

the vital body.

If elected, India will serve a two-year term beginning in 2028. India has previously served eight terms as a non-permanent member of the Security Council, most recently in 2021-22.

<<<>>> CB/ ANI/ MEA-X/ 0541

**TRIPTI MP-I 14.07.2026**

**WB BOAT CAPSIZE**

A fishing trawler that had gone missing off the West Bengal coast earlier this month has been found capsized in the Bay of Bengal, with nine fishermen confirmed dead and six others still missing.

The trawler had left Sankarpur sea harbour on the 2nd of July with 15 fishermen on board. Contact with the vessel had been lost since the 5th of July. A joint search operation by the Coast Guard, the Indian Navy and state agencies located the capsized trawler in the Bay of Bengal on Sunday. Nine decomposed bodies were recovered from the cabin of the vessel. Six persons are still missing. The bodies have been brought to Sitarampur in South 24 Parganas district and kept at Katapukur morgue for identification. Blood samples have been collected from family members for DNA matching.

State Fisheries Minister Rajesh Mahto said the state government stands with the bereaved families and assured that the bodies will be handed over after DNA identification and completion of legal formalities.

President Droupadi Murmu, Vice-President C. P. Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief over the tragedy. They conveyed condolences to the families of the deceased and wished a speedy recovery to those injured. The Prime Minister has announced an ex-gratia of two lakh rupees from the Prime Minister's National Relief Fund for the next of kin of each deceased, and 50 thousand rupees for the injured.

**<><><>CB/ Reporting/ KALYAN LAHA/0445**

**SANJIO EP-I 13-07-2026**

**BJP-RAHUL**

The BJP today accused Leader of the Opposition in Lok Sabha Rahul Gandhi and Congress MP Priyanka Vadra for not visiting Wayanad, Kerala which has been devastated by severe rainfall and landslides. Briefing media in New Delhi, party spokesperson Dr Sudhanshu Trivedi remarked that Mr Gandhi talks big about serving the people, but he and his sister are missing

when the constituency needs them the most. He accused both MPs of not standing with the affected people. Mr Trivedi said, their insensitivity and apathy demand a clear and categorical apology from the Gandhi family. The party also asked Rahul Gandhi to disclose details of his recent foreign trips.

While Mr Gandhi represented Wayanad in the last Lok Sabha, the constituency is now being represented by Priyanka Vadra.

**BYTE- SUDHANSHU TRIVEDI**

**<><>ANUPAM/ANAND/2027**

**TRIPTI MP-II 14.07.2026**

**MORN. CRICKET- IND-ENG**

Indian Men's Cricket team will take on hosts England in the first One Day International of a three-match series at Edgbaston in Birmingham today. The match will begin at 3:30 PM Indian Standard Time.

Veterans Virat Kohli and Rohit Sharma are returning to strengthen the Indian squad, while pace spearhead Jasprit Bumrah also makes his comeback. India will be looking to bounce back after T20 International series defeats against Ireland and England.

The Shubman Gill-led side will play the second ODI in Cardiff on Thursday, while the third and final match of the series will be played at the Lord's on the 19th of this month.

**<><>KAUMUDEE/CB/NET/0547**

**SANJIO::HC EP-I**

**13.07.2026**

**JPC LUCKNOW**

The Joint Parliamentary Committee (JPC) examining the proposed 'One Nation, One Election' framework today held discussion with various stake holders and experts from various fields in Lucknow. The committee is on a two-day visit to state as part of its nationwide consultations.

Committee member and BJP Lok Sabha MP Anurag Thakur said that the committee held discussions with senior state government officials, the Chief Electoral Officer, bankers, and members of the legal fraternity to gather their views on the proposed electoral reform.

Mr. Thakur said that during the discussiona he emphasised that simultaneous elections will result in huge savings of resources, minimise

policy paralysis caused by frequent Model Code of Conduct periods, and ensure greater governance continuity.

Tomorrow, the committee is scheduled to meet representatives from political parties and other political stakeholders to seek their opinions on the concept of simultaneous elections across the country.

The consultations are part of the JPC's ongoing efforts to gather feedback from different sections of society before finalising its recommendations on the proposed "One Nation, One Election" initiative.

**<><> SUSHIL CHANDRA TIWARI, LUCKNOW, MAIL, 1938**

**IMD WEATHER- DAY**

The India Meteorological Department (IMD) has issued an orange alert for heavy to very heavy rainfall over Assam, Meghalaya, Bihar and Gangetic West Bengal today. The IMD said that heavy rainfall conditions will also prevail over Arunachal Pradesh, East Uttar Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura, Odisha, Sub Himalayan West Bengal, Sikkim and Uttarakhand during next the two to three days. According to the Weather Department Andhra Pradesh, Bihar, Jharkhand, Odisha, Telangana, Andaman and Nicobar Islands, Jammu and Kashmir and Ladakh are very likely to experience thunderstorms accompanied by lightning and gusty winds till 16th of this month. Meanwhile, heat wave conditions are likely to prevail in isolated pockets over Coastal Andhra Pradesh, while Odisha, Tamil Nadu Puducherry and  Karaikal will experience hot and humid weather conditions till tomorrow.